క్లుప్తంగా

వైభవంగా శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

బొండపల్లి: దేవుపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న రాజరాజేశ్వరీ దేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభయ్యాయి. తొలిరోజు అర్చకులు దూసి శ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఘటాలు, ప్రభలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ ధర్మకర్త ఆదుర్తి రామకృష్ణ, విజయలక్ష్మి, తేన్నేటి వెంకటరమణమూర్తి, రమణి రేణుక, తోటకూర వెంకటసత్యనారాయణరాజు, భవాని దంపతులతో శివపార్వతుల కల్యాణం జరిపించారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



హోమం చేస్తున్న ఆలయ ధర్మకర్త రుపతినాయుడు,లక్ష్మి దంపతులు

దత్తిరాజేరు: మండలంలోని దత్తి గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు హరికృష్ణమాచార్యులు ఆలయ ధర్మకర్త పెంకి తిరుపతినాయుడు, భక్తులతో స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమం చేశారు. అనంతరం స్వామి వారి కల్యాణం జరిపించి, సాయంత్రం ఉత్సవ విగ్రహాల తిరువీధి నిర్వహించారు. ఊరేగింపులో కోలాటం ఏర్పాటు చేశారు.

అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

కొత్తవలస: మండల కేంద్రంలో రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న అయ్యప్పస్వామి సేవాపీఠంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడు కలను భక్తులు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం అన్న దానం చేశారు.

గౌరునాయుడుకి సాహితీ పురస్కారం



యువ సాహితీవేత్త గౌరునాయుడుని సన్మానిస్తున్న నిర్వాహకులు, రచయితలు

లక్కవరపుకోట: కిత్తన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త డాక్టర్ కిలారి గౌరునాయుడుకి శ్రీశ్రీ కళావేదిక సాహితీ యువ పురస్కారం ప్రదానం చేసింది. కోనసీమ జిల్లా రచయితల సంఘం, అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ, శ్రీశ్రీ కళావేదిక సంయుక్తంగా అమలాపురంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈసమ్మేళనంలో సామాజిక, సాంస్కృతిక, చైతన్య సాహిత్యం అనే అంశంపై గౌరునాయుడు కవితలు చెప్పి, అభ్యుదయ గేయాలను ఆలపించారు. అభ్యుదయ సాహిత్య వ్యాప్తికి ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ నిర్వాహకులు పురస్కారం అందించారు. ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ ప్రతాప్, శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు సీహెచ్.లలిత, ఏపీ తెలుగు అధ్యాపక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహమూర్తి, కోనసీమ జిల్లా రచయితల సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, పార్థసారథి, రమావతి తదితరులు గౌరునాయుడుని సన్మానించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశలయాల సాధనకు కృషి చేద్దామని అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లో వాడవాడలా, ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, కళాశాలల్లో అంబేడ్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలుగ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయగా, కొన్నిచోట్ల అన్నదానాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తవలస: కొత్తవలసలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు



శృంగవరపుకోట: ఎస్.కోటలోని దేవీ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది



లక్కవరపుకోట: జమ్మాదేవిపేట గురుకుల పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది, విద్యార్థినులు



లక్కవరపుకోట: ఎల్.కోట హాస్టల్ జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత సంఘాలు, సీపీఎం నాయకులు



గజపతినగరం: గజపతినగరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, నాయకులు



కొత్తవలస: రామలింగాపురంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యువకులు, మహిళలు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పట్టణంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దళిత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు



గజపతినగరం: గజపతినగరంలోని జాతీయ రహదారి వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, తదితరులు



బొండపల్లి: మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు, జైభీమ్ అంబేడ్కర్ సేవా సంఘం సభ్యులు



గజపతినగరం రూరల్: కొణిశ గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ తవుడు, నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ బంగారాజు, సిబ్బంది



గుర్ల: సొలిపిసోమరాజుపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గంట్యాడ: రామవరంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి, నాయకులు జైహింద్‌కుమార్



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి వెటర్నరీ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీన్ మక్కేన శ్రీను, అధ్యాపకులు



గుర్ల: తహసీల్దార్ కార్యాలయంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ శేషు బాబు, మండల పరిషత్ సిబ్బంది



శృంగవరపుకోట: ఎస్.కోటలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఎం, డీబీఎస్‌యూ నేతలు



వేపాడ: వేపాడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పింస్తున్న దళితనేతలు, ఏఎస్‌ఐ నాగేశ్వరరావు



మెరకముడిదాం: మెరకముడిదాంలోని ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ గోపి, తదితరులు



మెరకముడిదాం: భైరీపురం ఎస్సీకాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు, తదితరులు



శృంగవరపుకోట: ఎస్.కోటలో అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు



శృంగవరపుకోట: ఎస్.కోట ఆర్టీసీ డిపోలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్టీసీ జోనల్ చైర్మన్ దున్నుదొర, తదితరులు



వేపాడ: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ అప్పారావు, అధికారులు

అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ



గంట్యాడ: పెణసాంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సీఐ పాపునాయుడు



దత్తిరాజేరు: వంగరలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్



నెలివాడలో అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ కీర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు

గంట్యాడ: పెణసాం గ్రామంలో స్థానికులు ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఎక్సైజ్ సీఐ కర్రోతు వెంకట పాపునాయుడు సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ కర్రోతు పాపయ్యమ్మ, ఎంపీటీసీ లెంక మోహన్‌రావు, లెంక సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నెలివాడలో..

బొండపల్లి: నెలివాడ ఎస్సీ కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు తాళ్లపూడి అప్పలనాయుడు లక్ష రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని సర్పంచ్ తాళ్లపూడి కీర్తి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం కాలనీలో అన్నదానం చేశారు. ఎంపీటీసీ కొమ్మా నాగమణి, ఉపసర్పంచ్ పురమనేని రాము, ఎయిమ్ మండల కన్వీనర్ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.అలాగే కొత్త పనసలపాడు ప్రాథమిక పాఠ శాలలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఎంఈఓ శోభారాణి, ఎంఈఓ–2 ఏ.వెంకటరమణ ఆవిష్కరించారు.

ముచ్చర్లలో..

గజపతినగరం రూరల్: ముచ్చర్ల గ్రామంలో స్థానికులు ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి చిన్నారులతో కోలాటం ఆడారు. మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, మాజీ ఎంపీటీసీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు మండలంలో..

దత్తిరాజేరు: మండలంలోని మర్రివలస,వంగర, పి.లింగాలవలస గ్రామాల్లో స్థానికులు ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవిష్కరించారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..



గజపతినగరంలో ర్యాలీ చేస్తున్న జైఆంధ్ర సమాచార హక్కు సంఘం నాయకులు

గజపతినగరం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీరుతో ప్రమాదంలో పడ్డ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకుడు జి.శ్రీనివాస్ అన్నారు.అంబేడ్కర్ జయంతి నేపథ్యంలో మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక, జైఆంధ్ర సమాచార హక్కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని, ప్రజాస్వామ్యాన్ని మంట కలుపుతోందని మండిపడ్డారు. బీజేపీ నాయకులు, ప్రభుత్వ పెద్దలు మతవిద్వేషాలను రెచ్చ గొడుతున్నారని ఆరోపించారు. బీజేపీ కుట్రలను ప్రజలంతా గమనించి తిప్పికొట్టాలని సూచించారు.అంబేడ్కర్‌ను అవమానిం చేలా హోంమంత్రి అమిత్ షా ఇటీవల పార్లమెంట్ సాక్షిగా మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. జైఆంధ్ర సమాచార హక్కు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బీహెచ్.సుమిత్రానందన్, జిల్లా అధ్యక్షుడు బి.అప్పన్న, ఆర్గ నైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, నాగేంద్రబాబు, వెంకయ్య, రామారావు, ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



గజపతినగరం: అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఓ రవిప్రసాద్ ,తదితరులు



కొత్తవలస: వారోత్సవాలను ప్రారంభిస్తున్న శారద కర్మాగారం ప్రతినిధులు సన్యాసిరావు, తదితరులు



చీపురుపల్లిరూరల్: అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళుర్పిస్తున్న అగ్నిమాపకశాఖాధికారి, సిబ్బంది



శృంగవరపుకోట: ఎస్.కోటలో ర్యాలీ చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఎస్.కోట, కొత్తవలస, గజపతినగరం, చీపురుపల్లి మండలాల అగ్నిమాపక కేంద్రాల్లో జాతీయ అగ్ని మాపక వారోత్సవాలు అగ్నిమాపక శాఖాధికారులు షేక్ మదీనా, అశోక్ కుమార్, రవిప్రసాద్, డి.హేమసుందరరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభమయ్యాయి. 1944 ఏప్రిల్ 14న ముంబై విక్టోరియా డాక్ యార్డ్‌లోని ఓ నౌకలో అగ్నిప్రమాదం సంభవించి, విధి నిర్వహణలో 66మంది అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని, వారి స్మారకార్థం ఏటా ఏప్రిల్ 14నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నాడు అమరులైన వారి స్మృత్యర్థం రెండు నిముషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అలాగే ఫైర్ సిబ్బంది ర్యాలీ చేసి, అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తను వివరించారు. అగ్ని ప్రమాదాలు సంభవించే టప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కొత్తవలసలో శారద మెటల్స్, ఎల్లాయిస్ కర్మాగారం డీజీఎం సన్యాసిరావు, సేఫ్టీ అధికారి పద్మాకరరావు, గజపతిన గరంలో పంచాయతీ కార్యనిర్వహణ అధికారి జి.జనార్దనరావు, తదితరులు పాల్గొన్నారు.


– శృంగవరపుకోట/కొత్తవలస/ గజపతినగరం/ చీపురుపల్లిరూరల్

ఆహ్లాదం..ఆదర్శం



రైల్వేస్టేషన్ రోడ్డులో విరగబూసిన పూలతో చెట్లు

కొత్తవలస: స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు ఓవైపు పూల సోయగంతో ప్రయాణికులకు ఆహ్లాదం పంచుతుండ గా.. మరోవైపు స్టేషన్ ప్రహరీపై గీచిన చిత్రాలు ఆలోచింపజేస్తున్నాయి. రైల్వేస్టేషన్ రోడ్డులో గతంలో వేసి న పూలచెట్లు ఏపుగా పెరగడం, తాజాగా అవి పూలు పూయడంతో ఎంతో ఆహ్లదకరంగా ఉన్నాయి. అమృత్‌భారత్‌లో భాగంగా రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు చేసిన సమయంలో ప్రహరీని కలర్‌ఫుల్‌గా తీర్చిదిద్దారు. ప్రహరీపై ఆలోచింపజేసే, సందేశాత్మక చిత్రాలను గీచారు. సాంప్రదాయాలు, వ్యవసాయం, స్వచ్ఛభారత్, మొక్కల పెంపకంతో కలిగే ప్రయోజనాలను వివరిస్తూ పెయింట్‌లతో బొమ్మలు వేయ డంతో ఈ రోడ్డు ఎంతో సుందరంగా మారింది.



మొక్కల పెంపకంపై ఆలోచింపజేసేలా గీసిన చిత్రం



స్వచ్ఛభారత్‌లో యువతపాత్రను వివరిస్తూ రైల్వే స్టేషన్ ప్రహరీపై వేసిన పెయింటింగ్



పాత రైల్వేస్టేషన్ సమీపంలో పూల సోయగం



పల్లెటూరు నేపథ్యంతో పెయింటింగ్